# నవభూమి హైదరాబాద్

30 మే,2025 శుక్రవారం | పేజిలు:8

www.epaper.navabhoomi.in




# రేపే మిస్ వరల్డ్-2025 ఫైనల్

- తుది దశకు చేరుకున్న అందాల పోటీలు
- హైటెక్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా వేదిక ..
- మల్టీ మీడియా చాలెంజ్‌లో విజేతలుగా నలుగురు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

గత మూడు వారాలుగా కొనసాగుతున్న ప్రపంచ అందాల పోటీలు తుది దశకు చేరుకున్నాయి. శనివారం సాయంత్రం మిస్ వరల్డ్-2025 ఫైనల్ కోసం నగరం సిద్ధమైంది. సాయంత్రం 6 గంటల నుంచి హైటెక్స్‌లో జరగనున్న ఈ పోటీల కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. విదేశాల నుంచి వచ్చిన ప్రత్యేక డిజైనర్లు ప్రధాన వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. శనివారం వేడుకల్లో భాగంగా.. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండేజ్, ఇషాన్ ఖట్టర్‌తో పాటు పలువురు నటులు నృత్యప్రదర్శన ఇవ్వనున్నారు.

ఫైనల్ పోటీల్లో న్యాయనిర్ణేతలుగా ప్రముఖ నటుడు సోనూ సూద్, మేఘా ఇంజినీరింగ్ గ్రూప్ డైరెక్టర్ సుధారెడ్డి, 2017 మిస్ వరల్డ్ విజేత మానుషి చిల్లర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. కాగా.. ఏటా మిస్ వరల్డ్ ఫైనల్లో ఇచ్చే మానవతావాది (హ్యూమానిటేరియన్) పురస్కారాన్ని ఈసారి సోనూసూద్‌కు ఇవ్వనున్నారు. అలాగే రెండు రోజుల క్రితం నిర్వహించిన 'మల్టీమీడియా చాలెంజ్' విజేతలను మిస్ వరల్డ్ సంస్థ గురువారం రాత్రి ప్రకటించింది. ఇందులో నాలుగు ఖండాల నుంచి నలుగురు విజేతలున్నారు. ఏషియా-ఓషియానా నుంచి థాయ్‌లాండ్, యూరప్ నుంచి మాంటేనెగ్రో, ఆఫ్రికా నుంచి కామెరూన్, అమెరికా-కరేబియన్ నుంచి డొమినికన్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు ఇందులో విజేతలుగా నిలిచారు. దీంతో ఫైనల్‌లో టాప్-40లో వీరి స్థానం ఖరారైంది.

## 'మిస్ వరల్డ్'కు రూ.300 కోట్లా..?

### మహిళా హక్కుల ఉద్యమకారుల ధ్వజం

'ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర పైసల్లేవ్.. కానీ, మిస్ వరల్డ్ అందాల పోటీలకు మాత్రం రూ.300 కోట్లు ఖర్చుపెడతారా?'అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మహిళా హక్కుల ఉద్యమకారులు మండిపడ్డారు. మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మిస్ వరల్డ్ పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీకి ఆయా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. శనివారం జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలేను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# జూరాలకు వరద పోటు

- నేటి ఉదయానికి లక్ష క్యూసెక్కులు
- దిగువకు 83 వేల క్యూసెక్కుల నీరు
- 12 గేట్లు ఎత్తి 83 వేల క్యూ.లు విడుదల

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** వానాకాలానికి ముందే ఈ ఏడాది కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. రాష్ట్రంలోని జలాశయాలకు వరద పోటెత్తుతోంది. వనపర్తి, గద్వాల జిల్లాల సరిహద్దులోని జూరాల ప్రాజెక్టుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి మే నెలలోనే వరద వచ్చింది. ఎగువన ఉన్న ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జురాల ప్రాజెక్టుకు గురువారం ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. దీంతో అప్రమత్తమైన అధికారులు సాయంత్రం 6 గంటలకు ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి 66 వేల క్యూసెక్కుల నీటిని వదిలేశారు. ఆ తర్వాత మరో 2 గేట్లను కూడా ఎత్తారు. మొత్తం 12 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం ఉదయానికి మరో లక్ష క్యూసెక్కుల వరద నీరు జూరాల ప్రాజెక్టుకు చేరే అవకాశం ఉందని తెలిసింది. కాగా, గురువారం రాత్రి తొమ్మిది గంటల నాటికి అధికారులు వెల్లడించిన గణాంకాల ప్రకారం.. జూరాల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 9.6 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.864 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 99 వేల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 83,616 క్యూసెక్కులు ఉండగా నెట్టెంపాడు వద్ద మరో 1500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇక, శ్రీశైలం ప్రాజెక్టుకూ వరద పోటెత్తుతోంది. శ్రీశైలం డ్యామ్‌కు ఎగువన ఉన్న సుంకేసుల నుంచి 4,379 క్యూసెక్కులు, జూరాల నుంచి 66,000 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా శ్రీశైలం ప్రాజెక్టులో ప్రస్తుతం 22,527 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉన్నది. గడిచిన 24 గంటల వ్యవధిలో ప్రాజెక్టు ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో 7,582 క్యూసెక్కుల నీటిని ఉపయోగించి 3.338 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. ఇక, కృష్ణా బేసిన్‌లో ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టుకు 70 వేల క్యూసెక్కుల వరద వచ్చిచేరింది. మరో నాలుగురోజుల పాటు ఆల్మట్టి, జూరాలకు వరద ఇదే విధంగా వస్తుందని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) సమాచారం ఇచ్చింది. కాగా, ముందుగానే వచ్చిన వరదల వల్ల తెలుగు రాష్ట్రాల ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో నిల్వలు పెరుగుతున్నాయి. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య రెండు నెలలుగా నెలకొన్న తాగునీటి వివాదాలకు తెరపడనుంది.

## తీరందాటిన తీవ్ర వాయుగుండం

వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగిన వాయుగుండం ఉత్తరంగా పయనించే క్రమంలో గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఆ తరువాత ఉత్తర ఈశాన్యంగా పయనించి బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ మధ్య తీరం దాటింది. ఇది రానున్న 12 గంటల్లో మరింత బలహీనపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఛత్తీసగఢ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, బంగాళాఖాతంలో మరిన్ని ప్రాంతాలు, ఈశాన్య భారతంలో మిగిలిన ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న రెండు రోజుల్లో బిహార్ వరకు రుతుపవనాలు విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.



# పారా అథ్లెటిక్స్‌లో కండక్టర్ కుమారుడికి పతకాలు

## సివిల్స్‌లో సాయి శివాని ప్రతిభ.. సన్మానించిన సజ్జనార్



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మొరాకోలో ఇటీవల జరిగిన 'వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రి'లో కూకట్‌పల్లి డిపోకు చెందిన కండక్టర్ బానోత్ మోహన్ కుమారుడు అకీరా నందన్ సత్తా చాటాడు. 400 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, 200 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బస్ భవన్‌లోని తన చాంబర్‌లో గురువారం అకీరా నందన్‌ను సన్మానించారు.

కుమారున్ని క్రీడల్లో ప్రోత్సహిస్తోన్న కండక్టర్ మోహన్ దంపతులను ఆయన ప్రశంసించారు. ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో 11వ ర్యాంకు సాధించిన వరంగల్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని వీసీ సజ్జనార్ అభినందించారు. సాయి శివాని యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు కృతజ్ఞతలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 29:**మహబూబ్?నగర్?లో బాసర రాజీవ్?గాంధీ యూనివర్సిటీ ఆఫ్? నాలెడ్జ్? టెక్నాలజీస్? ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్?ను ఏర్పాటు చేసిన నేపథ్యంలో.. జుబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసన సభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డి,జి.మధుసూదన్ రెడ్డి,వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, వీర్లపల్లి శంకర్.

## ట్రైనీ ఐఏఎస్‌లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 29:**ట్రైనీ అధికారుల ఆధ్వర్యంలో 2024 బ్యాచ్ ఐఎఎస్ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సెక్రటేరియట్ వద్ద. సిఎస్ వారితో సంభాషించారు అభివృద్ధి వైపు తెలంగాణ విధానంలో సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరించారు పెరుగుతున్న తెలంగాణ నమూనా. పరిపాలనలో తన విస్తారమైన అనుభవంతో ఓ టి ఎస్ కి మార్గనిర్దేశం చేశారు.

## గ్లోబల్ మైండ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి మాస్టర్ కిడ్డుస్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 29 మే :**-వీరభద్ర నగర్ హయత్ నగర్ లో మాస్టర్ కిడ్డుస్ బ్రాంచ్ ను నూతనంగా ప్రారంభించింది. గ్లోబల్ మైండ్ గ్రూప్ ఆఫ్ పాఠశాల చైర్మన్ జి నాగేంద్ర చౌదరి, మాట్లాడుతూ మా పాఠశాల ప్రత్యేకత ,సీబీఎస్ఈ ఇంటిగ్రేటెడ్ సిలబస్, ప్లే గ్రూప్ డి పి జూనియర్ కేజీ సీనియర్ కేజీ అండ్ వన్ టు ఫిఫ్త్ వరకు తరగతుల నిర్వహణ విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో విద్యా బోధన. నిర్వహించబడును. అని తెలియజేశారు ఈ ప్రారంభోత్సవంలో వైస్ చైర్మన్ రమేష్ ఉపాధ్యాయులు బ్రాంచ్ డైరెక్టర్ అరుణ, వైస్ డైరెక్టర్ మాధవి, ప్రిన్సిపాల్ ఫర్హా ఉపాధ్యాయులు కాలనీ పెద్దలు, బంధుమిత్రులు, అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది




# మాలలకు మంత్రి పదవి ఇవ్వవలసిందే

### ■ మాల మహానాడు జాతీయ అధ్యక్షులుజి చెన్నయ్య



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మే 29:** మాలలంతా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడి ఏకపక్షంగా కాంగ్రెస్ కు ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువస్తే అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ మాలలకు తీరని అన్యాయం చేస్తుందని కనీసం ఇప్పటి వరకు మాలలకు మంత్రివర్గం లో చోటులేదని , మాలలకు మంత్రిపదవి వెంటనే ఇవ్వాలని చెన్నయ్య డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో కూడా మాలలకు పూర్తిగా అన్యాయం జరిగిందని , విద్యా, ఉద్యోగాల తోపాటు సంక్షేమ అభివృద్ధి పథకాలు సైతం మాలలకు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చెన్నయ్య ఆరోపించారు. హైదరాబాద్ సి గార్డ్స్ లోని ఏటూరి టవర్స్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల రెసిడెన్షియల్ కళాశాలలు మూసివేసే ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని లేదంటే పోరాటం తప్పదని చెన్నయ్య హెచ్చరించారు చేవెళ్ళ డిక్లరేషన్ ను అమలు చేయాలని అంబేద్కర్ అబయాస్తాన్ని వెంటనే ప్రారంభించాలని, మాలో అనైక్యతను ఆసరా చేసుకొని ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులను కర్చుచేయకుండా దళిత సంక్షేమాన్ని విస్మరిస్తుందని చెన్నయ్య మండిపడ్డారు. భవిష్యత్ కార్యాచరణ ను రూపొంచేందుకు జూన్ నెల 7 వ తేదీన హైదరాబాద్ లో మాల మహానాడు రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, పంజాగుట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాట్యూ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాడారం వినయ్ కుమార్, పంజాగుట్ట అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్, మాల మహానాడు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం సరళ, నాయకులు బాపనపల్లి ప్రమోద్ కుమార్ ,ఎల్లస్వామి, రామాంజనేయులు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

## మైనంపల్లి ఆధ్వర్యంలో జైహింద్ జై భారత్

# సమావేశానికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 29:** జైహింద్ జై భారత్ సదస్సుకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు గండి మైసమ్మ నిజాంపేట బాచుపల్లి రోడ్డు కే జి ఆర్ కన్వెన్షన్ లో జరుగుతున్న సమావేశమునకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నేతృత్వంలో మల్కాజిగిరి మరియు అల్వాల్ సర్కిల్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ నిమ్మ అశోక్ రెడ్డి కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్రనాథ్, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి సూర్య కిరణ్, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, దిడ్ల స్వామి ,శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ ,కృష్ణ గౌడ్ ,సంజీవ్ కుమార్ ,భాస్కర్, వీనస్ మేరీ, పద్మ, శకుంతల నాయుడు, భ బి త ,జ్యోతి, రమాదేవి, గాయత్రి ,శశికళ పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు ముందుగా రాజీవ్ సర్కిల్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదనంతరం ర్యాలీగా బయలుదేరారు

## తెలంగాణ సైనిక్ స్కూల్స్ కోసం

# ఎంపీ ఈటల రాజేందర్‌ని కలిసిన క్రాంతి కీన్ ఫౌండేషన్ బృందం



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 29:** క్రాంతి కీన్ ఫౌండేషన్ తరఫున జాయింట్ సెక్రటరీ శ్రీమతి కల్యాణి , ప్రెసిడెంట్ ఎన్. మనోహర్ రెడ్డి నాయకులు బుద్ధి శ్రీనివాస్, బాపిరెడ్డి పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి 10 మంది సభ్యులు కలిసి మల్కాజ్‌గిరి ఎంపీ గౌరవనీయ ఈటెల రాజేందర్ ని షామీర్‌పేట్ క్యాంప్ ఆఫీసులో కలిసి వినతిపత్రం అందజేశారు. వారు రాష్ట్రానికి చెందిన 20,000 మంది విద్యార్థులు 2025లో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసినా, “నాన్-లోకల్”గా తేలుతూ అవకాశాలు కోల్పోతున్న తీవ్రంగా బాధాకరమైన పరిస్థితిని ఎంపీ కి వివరించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఈ విషయాన్ని వివరించే లేఖను ఈ-మెయిల్ పంపించినట్టు తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ కిందీ విషయాలను పేర్కొన్నారు:“కొన్ని రోజులక్రితం వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కొరుకొండ కలికిరి సైనిక్ స్కూల్స్ లో తెలంగాణ విద్యార్థులు ‘లోకల్’గా భావించబడ్డారు. కానీ ఈసారి 2025లో పరీక్ష రాసిన 20 వేలమంది పిల్లల్ని రిజల్ట్ వచ్చేదానికి ముందే నాన్-లోకల్ అనడమంటే చాలా బాధకరం అని తెలిపారు. నోటిఫికేషన్‌లో వివరాలు స్పష్టంగా లేవని తల్లిదండ్రులు షాక్ అయ్యారు. అందుకే ఈ విషయాన్ని వెంటనే రాష్ట్ర అధికారులకు చేరవేశారు. ఇకపై తెలంగాణ రాష్ట్రానికి సైనిక్ స్కూల్స్ స్థాపించేలా, కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ని స్వయంగా కలసి, దాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తాం అని తెలిపారు. తెలంగాణ విద్యార్థుల హక్కుల కోసం గళం వినిపించిన ఈటెల రాజేందర్ కి క్రాంతి కీన్ ఫౌండేషన్ తరఫున మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియచేసింది. కళ్యాణి, ఎం ఎస్ సి , జాయింట్ సెక్రటరీ, క్రాంతి కీన్ ఫౌండేషన్, దమ్మాయిగూడ, ఈసీఐఎల్ హైదరాబాద్, తెలంగాణ - 500083: 8121245245

# అందరికీ అందుబాటులో కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ: విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మే 29:**(నవభూమి ప్రతినిధి)లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.





# నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయడమే

## జమాతే ఇస్లామీ హింద్ సమ్మర్ క్యాంప్ ధ్యేయం

## ముగిసిన జమాతే ఇస్లామిక్ హింద్ సమ్మర్ క్యాంపు



**బూర్గంపాడు మే 29 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో జమాతే ఇస్లామి హింద్ (జై ఐ హెచ్) సారపాక పట్టణ శాఖ ఆధ్వర్యంలో మే 25 నుండి మే 29 తేదీ వరకు 5 రోజులు పాటు సాజిదా మజీద్ సారపాక లో ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులుకు ఈ కార్యక్రమంలో ఖురాన్ పఠనం, ప్రవక్త (స.అ) జీవిత విశేషాలు, వ్యక్తిత్వ వికాసం, క్విజ్లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఐదు రోజులు పాటు జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య వక్తలుగా జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక పట్టణ అధ్యక్షులు జహీర్ పాషా. జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ నాగూర్ వలి (బాబా), షేక్ అబ్దుల్ సలీం. పాల్గొని ప్రసంగించారు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయటమే జమాతే ఇస్లామి హిందూ ముఖ్య ఉద్దేశం అన్నారు అనంతరం ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జమాత్-ఎ-ఇస్లామీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# బాబాసాహెబ్ అంబేద్కర్ మనవడు

# ఆనంద్ రాజ్ అంబేద్కర్ చేత ఆత్మీయ అరుదైన సత్కారం

- హైదరాబాద్ వాసులకు ఊహించని ఎంతో అరుదైన గౌరవం







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 29 :** రమాయి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ వాసి అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల వినోద్ మిత్రులు ఈమని, శరాబంది మరియు నీలా యోబు గారు కలిసి రమాబాయి అంబేద్కర్ కు వర్ధంతి సందర్భంగా వాళులు అర్పించేందుకై ముంబాయి కి వెళ్లారు సమాధి వద్ద నివాళు లర్పించిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్ ముని మనుమడు ఆనంద్ రాజ్ అంబేద్కర్ దంపతులు వారు నివాసమున్న రాజ గృహకు ఆహ్వానించి సత్కరించారు. హైదరాబాద్ నుండి గుడిమళ్ళ వినోద్ మిత్రుల బృందం వచ్చిందని ఆనంద్ రాజ్ తెలుసుకుని బాబాసాహెబ్ అంబేద్కర్ మనవడు ఆనంద్ రాజ్ అంబేద్కర్ , గుడిమల్ల వినోద్ మరియు వారి బృందాని మన ఇంటికి (అంటే బాబాసాహెబ్ నివసించిన రాజ గృహాకు ) ఆనంద్ రాజు ఆంతరంగిక కార్యదర్శి ద్వారా మంగళవారం సాయంత్రం రమ్మని ఆహ్వానించారు. ఈ అరుదైన సంఘటనకు నేను షాక్ అయ్యానని గుడిమల్ల వినోద్ తెలిపారు . మా దేవుడు అంబేద్కర్ మనవడు ఏంటి మమల్ని ఆహ్వానించడం ఏంటి అని ఎంతో సంతోషించానని వివరించారు. వెంటనే రాజగృహకు బయలుదేరాను వాళ అనుయాయులు వచి మమల్ని రాజగృహా లోపలికి ఆహ్వానించారు , హాల్ లో కూర్చొని నా దేవుడు జీవించిన రాజగృహాలోకి వచ్చిన సంతోషాని ఆస్వాదిస్తూ ఉంటే నా కళ్ళలో ఆనంద బాష్పాలు రాలాయని చెప్పారు .ఇంతలో ఆనంద్ రాజ్ అంబేద్కర్ రానే వచ్చారు ఆత్మీయంగా ఆలింగనం చేసుకునారు, సుమారు ఒక గంట సేపు మాతో కాలమాన పరిస్థితులపై దళితుల జీవన విధానం పైన చర్చించారని చెప్పారు . బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం కోసం మీ సంఘం ద్వరా మీరుచేస్తున్న కృషి అద్భుతమైంది అని ఆనంద్ రాజ్ కొనియాడారు అని వినోద్ వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమాలు మరియు రాజకీయ పరిస్థితుల గూర్చి అడిగి తెలుసుకునారు భవిష్యత్తులో సాంఘీక ఉద్యమాని మరియు రాజకీయ ఉద్యమాన్ని సమిళితంచేసి ఏ విధంగా మన ప్రజల విద్య, ఆర్ధిక సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఏ విధంగా కృషి చేయవలసిన అవసరం ఉందో దిశా నిర్దేశం చేశారు. అంతే కాదు వారి శ్రీమతిని కూడా పిలిపించారు. మమల్ని ఆమెకు పరిచయం చేశారు సంఘం ద్వార మేము చేస్తున్న కార్యక్రమాలను ఆమెకు వివరించారు. అనంతరం మమల్ని తన చేతులతో శాలువా కప్పి సన్మానించి ఆత్మీయ అరుదైన గౌరవాని అందించారు, అభినందించారు .అసలు నా కళ్ళలో నీళ్ళు ఆగలేదు స్వయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారే తన రాజ గృహాకు పిలిపించి సన్మానించినట్టు ఒక గొప్ప అనుభూతి కలిగిందని వినోద్ వివరించారు , ఒక ఉద్యమ కారుడికి ఇంతకన్నా గొప్ప గౌరవం ఏముంటుంది నిజంగా నా జీవితంలో ఇంతకన్న గొప్ప గౌరవం ఏమీ ఉండదని నా అభిప్రాయ పడ్డారు . , కొద్దిసేపటికి తమ ఇంటిలో ఉన్న పనస చెట్టుకు కాసిన పనస పళ్ళని తెప్పించి ఇచ్చారు టీ తాగ్గించారు కొద్దిసేపటికి మేము మాతో పాటు తీసుకెళ్లిన ఆనంద్ రాజ్ అంబేద్కర్ పెన్సిల్ స్కెచ్ (ఇమాన్యుయల్ బాపట్ల జిల్లా) గారు గీసిన ఫోటో ఫ్రేమ్ ని ఆనంద్ రాజ్ అంబేద్కర్ శ్రీమతి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశాము దంపతులిదరూ చాలా సంతోషించారు అందరికి కనపడే స్థానంలో ఈ చిత్రపటాని పెడతామని తెలిపారు అలాగే చిత్రం గీసిన ఇమాన్యుయల్ ను అభినందించారు .అసలు ట్విస్ట్ ఏంటంటే ఆనంద్ రాజ్ అంబేద్కర్ గారి అపాయింట్ మెంట్ తీసుకొని చిత్రపటాని బహుకరిదామని అనుకున్న మాకు ఆయన దగ్గరి నుండే ఆహ్వానం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా చాలామందితో కలిసి ముంబైకి అంబేద్కర్ స్మారక చైతన్య భూమి అంబేద్కర్ గారి లైబ్రరీ , రాజు గృహ ప్రాంతాలను ప్రతి ఏడు సందర్శిస్తుంటామని వినోద్ చెప్పారు. నిజంగా ఇది నా జీవితంలో అత్యంత ఆత్మీయ గౌరవప్రదమైన సన్మానమే అత్యంత సంతోషాని కలిగించిన సంఘటనే లేకపోతే సామాన్యమైన ఒక ఉద్యమకారుడినైనా నాకు బాబాసాహెబ్ అంబేద్కర్ నివసించిన రాజగృహనుండి ఆహ్వానం అందుకోవడం, రాజ గృహాలోకి అడుగు పెట్టడం గౌరవాని పొందడం ఇదంత నా జీవితంలో ఒక అద్భుతమే అని వినోద్ చెప్పారు. మా మీద ఇంత ప్రేమను చూపించి, నమ్మకంఉంచి మమల్ని గౌరవించిన ఆనంద్ రాజ్ అంబేద్కర్ దంపతులకు ధన్యవాదాలు తెలియజేసారు

# తెలంగాణ రాష్ట్రసాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద
- టీజేఎఫ్ 25 వసంతాల రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ : మే 29:**(నవభూమి ప్రతినిధి)తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే )143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సమక్షంలో కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుధీర్ మంకాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, బి. విజయ్ శేఖర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో, మారుతి సాగర్ సారథ్యంలో జరగనున్న రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివాజీ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ కుంట అనిల్ కుమార్, టీయూడబ్ల్యూజె హెచ్ -143 కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి, టెంజు అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాజిరెడ్డి, రమణ, సంతోష్, సంతోష్ రెడ్డి,కృష్ణ పంతులు, బాన్సాడ వెంకటేష్, జుట్టు సాయిలు, కళ్యాణ్, ఎర్రం పెంటయ్య, అనంతరావు, శివ, సతీష్, ఎన్. శివ కుమార్, పాండురంగం, పి. శివ కుమార్, ప్రసాద్, రవి, మణి తదితరులు పాల్గొన్నారు.

# దయ్యాలకు నాయకత్వం వహించే
# కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు

**అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**











**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 29:** దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు? దెయ్యాలను రాష్ట్ర పులి మేరల నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందివందమంది కేసీఆర్ లు అడ్డం వచ్చినా తెలంగాణ ప్రగతి ఆగదు తన దగ్గరకు ఎవరూ రావడం లేదని కెసిఆర్ దుఃఖపడుతున్నాడు.. వారు రాష్ట్రాన్ని లూటీ చేశారు మేం తెచ్చి ప్రతి పథకం దేశానికి రోల్ మోడల్ గా మిగులుతుంది. 10 సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు పెడితే... మేము రాగానే అందులో ఎనిమిది వేల కోట్ల ఉద్యోగుల బకాయిలు క్లియర్ చేశాం.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకంతో రాష్ట్రంలో 90 శాతం మందికి జీరో బిల్ వస్తుంది ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు? దెయ్యాలను రాష్ట్ర పులి మేరల నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం అచ్చంపేటలో పలు విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించి, మరి కొన్ని సబ్ స్టేషన్లుకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి అని ఆయన కూతురు కవిత ఇప్పుడు చెబుతుంది.. కానీ ఎన్నికల ముందే రాష్ట్ర ప్రజలు ఈ దయ్యాలను వదిలించుకొని రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. మరో రెండు దశాబ్దాల పాటు ఈ రాష్ట్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు వరుస సంక్షేమ పథకాలు, ఉద్యోగ, స్వయం ఉపాధి కార్యక్రమాలతో బాగుపడుతున్నారు , తన దగ్గరకు ఎవరూ రావడం లేదని కెసిఆర్ దుఃఖపడుతున్నాడు.. వారు రాష్ట్రాన్ని లూటీ చేశారు అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం తెచ్చిన ప్రతి పథకం దేశానికి రోల్ మోడల్ గా మిగులుతుంది. వందమంది కేసీఆర్లు అడ్డం వచ్చినా తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఆగదు, కులగనను విజయవంతంగా ఎలా పూర్తి చేశారు అని దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను అడుగుతున్నాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. 10 సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు పెడితే... మేము రాగానే అందులో ఎనిమిది వేల కోట్ల ఉద్యోగుల బకాయిలు క్లియర్ చేశాం. ఇంకా కొన్ని మిగిలిపోతే ప్రజా సంక్షేమ పథకాలు ఉన్నాయి కాబట్టి దశలవారీగా పూర్తి చేస్తామని ఉద్యోగులను ఒప్పించాం అని తెలిపారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగం వస్తుంది ఫలితంగా గౌరవం కూడా వస్తుంది అని కోరి కొట్లాడి రాష్ట్ర యువత ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. కోరి తెచ్చుకున్న రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు పాలించిన కేసీఆర్ ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. మేము అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాల కలను సాకారం చేశాం అన్నారు. 57 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30,000 ఉద్యోగాలు ప్రాసెస్లో ఉన్నాయని తెలిపారు. అర్హత ఉండి ఉద్యోగం రాని యువత కోసం 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. కెసిఆర్ నీకు దుఃఖం ఎందుకు రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇస్తున్నందుకా, సన్నధాన్యం రైతులకు 500 బోనస్ ఇస్తున్నందుకా అని ప్రశ్నించారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల కాలంలో వాయిదాల పద్ధతిన మాఫీ చేస్తే అది ఆనాడు బ్యాంకు వడ్డీలకే సరిపోయిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరంభంలోనే ఒకేసారి 22 వేల కోట్ల రైతు రుణమాఫీ విజయవంతంగా పూర్తి చేసాం అన్నారు. రైతులే కాదు భూమిలేని కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు అందిస్తున్నాం, 2,000 అదనంగా పెంచి రైతు భరోసా ఇస్తున్నందుకు చూడలేక ఫామ్ హౌస్ లో పడుకున్న కేసీఆర్ కన్నీరు పెడుతున్నారు ఇదెక్కడి న్యాయమని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ప్రజలు ఆర్థికంగా నిలబడేలా ప్రతి కార్యక్రమం చేపడుతున్నామని నిన్న అచ్చంపేటలో 12,600 కోట్లతో నల్లమల డిక్లరేషన్ చేశాం ఈ దేశ చరిత్రలో ఎవరు ఇప్పటివరకు ఈ ఆలోచన చేయలేదని డిప్యూటీ సీఎం అన్నారు. సామాజిక తెలంగాణ కావాలని రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం అలాంటిది గిరిజనుల గురించి గత పది సంవత్సరాల్లో కెసిఆర్ ఒక్కసారైనా ఆలోచన చేశారా, వారి పాలనలో గిరిజన మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టిన సంఘటనలు ఉన్నాయన్నారు. మేం అధికారంలోకి రాగానే ఇందిరా సౌర గిరి జల వికాసం పేరిట నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలి ఇచ్చిన 6.70 లక్షల ఎకరాలకు సోలార్ కరెంటు, పప్పు సెట్లు, డ్రిప్పు స్ప్రింక్లర్లను వినియోగించి ఉద్యాన శాఖ ద్వారా ఉచితంగా అవకాడో, వెదురు నిమ్మ వంటి మొక్కలను ఉచితంగా గిరిజన రైతులకు అందిస్తున్నాం అన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేలా అడవిని రక్షించే ఏర్పాట్లు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. మన బిడ్డలు బాగా చదువుకోవాలని వసతిగృహాలకు పంపితే పది సంవత్సరాలు పాలించిన గత పాలకులు ఒక్కరోజు కూడా డైట్ చార్జీలు పెంచలేదు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్, రెండు వందల శాతం కాస్మోటిక్స్ చార్జీలు ఉంచామని డిప్యూటీ సీఎం తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో పుట్ట లేకపోయామని ఇతర రాష్ట్రాల వారు బాధపడేలా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాలు విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు ఇతర వర్గాలు అంతా ఒకే ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో చదువుకునేలా యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ బిల్లు గృహ జ్యోతి పథకంతో రాష్ట్రంలో 90 శాతం మంది కరెంటు బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా పోయిందని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని చేతికి ఇస్తే ఆనాడు 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఆలోచన కెసిఆర్ ఎందుకు చేయలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు మిగులు విద్యుత్తు అందిస్తాం, ఇతర రాష్ట్రాలకు విద్యుత్తును అమ్మే స్థాయికి ఎదుగుతాం అని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.ఈ వేసవిలో రికార్డు స్థాయిలో అంచనాలకు మించి 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం.. రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. 2029 - 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంటు ఉండదని ఆనాడు సీఎం గా ఉన్న కేసీఆర్ నిండు సభలో అన్నారు, నాడు సీఎల్పీ నేతగా ఉన్న నేను కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్టులు తప్ప కెసిఆర్ చేసింది ఏంటని అడిగాను. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశామని ఆయన చెప్పవచ్చు కానీ పదేళ్లు గడిచిన యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోయాడు. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణకు నాలుగు శాతం అదనంగా విద్యుత్ ఇవ్వాలని నాటు యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ నిబంధన పెట్టడంతో రాష్ట్రానికి కరెంటు వచ్చింది తప్ప కెసిఆర్ వల్లనో ఆయన మంత్రివర్గం వలన కరెంటు ఈ రాష్ట్రానికి రాలేదని నేను ప్రతిపక్ష నేతగా ఛాలెంజ్ చేశానని డిప్యూటీ సీఎం వివరించారు. ఎంతటి ఆర్థిక భారం అయినా సరే రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం. కెసిఆర్ 10 సంవత్సరాల్లో నాలుగు ఇల్లు కూడా ఎందుకు నిర్మించలేకపోయారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల ఖర్చు భారం తగ్గించేందుకు రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటల ఉచిత కరెంటు అందజేస్తున్నాం, రైతుల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు 12,500 కోట్లు చెల్లిస్తుంది ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధత అని అన్నారు. జనాభాలో సగ బాగా ఉన్న మహిళలను పదేళ్లలో కేసీఆర్ ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ లక్షణలో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించామని తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో ఎంతమంది డ్వాక్రా సభ్యులకు కేసీఆర్ వడ్డీ లేని రుణాలు ఇచ్చారు? వారు ఈ రాష్ట్రంలో భాగం కాదా? వారు బాగుపడాలని ఏనాడైనా కేసీఆర్ ఆలోచన చేశారా? మహిళలు ఆర్థికంగా ఎదిగితే కేసిఆర్ కు దుఃఖం వస్తుంది అని డిప్యూటీ సీఎం అన్నారు.

సంపద సృష్టిస్తాం ప్రతిపక్ష పేదలకు పంచుతాం, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ఆలోచన అని డిప్యూటీ సీఎం వివరించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ ప్రాజెక్టు జీవో ఇచ్చిందే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనే డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. మూడు నెలలు ఆరు నెలలు రెండు సంవత్సరాల్లో పూర్తిచేసే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసినట్టు అచ్చంపేట నియోజకవర్గం లో 45వేల పంపుసెట్ల కు సోలార్ పవర్ ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం 10 కాలాలపాటు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డిప్యూటీ సీఎం అన్నారు.

## తెలంగాణ గద్దర్ అవార్డులు -2024 ప్రకటన...

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 29:**ఉత్తమ మొదటి చిత్రం కల్కి ఉత్తమ రెండోవ చిత్రం పోట్టేల్ ఉత్తమ మూడవ చిత్రం లక్కీ భాస్కర్ ఉత్తమ నటుడు అల్లు అర్జున్ ఉత్తమ నటి నివేతా థామస్ ఉత్తమ దర్శకుడు నాగ్ అశ్విన్ ఉత్తమ హీరో... అల్లు అర్జున్, పుష్ప.









## వెంకటేశ్వర్ స్వామి వార్షికోత్సవం పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - మే 29:**(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం గాజులరామారం పరిధిలో రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ 2 శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఏడవ వార్షికోత్సవ పూజల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు



# నాగేశ్వర ఆయుర్వేదిక్ శాఖ ప్రారంభోత్సవం

■ **ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు**

**ఎల్బీనగర్ ప్రతినిధి 29 మే:** చంపాపేట్ సామ నరసింహ రెడ్డి గార్డెన్ ఎదురుగా నాగేశ్వర ఆయుర్వేదిక్ తమ నాలుగవ బ్రాంచ్ ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించింది. ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ హాజరై ఆయుర్వేదం గురించి ఆయన మాట్లాడుతూ ఆయుర్వేదానికి పుట్టినిల్లు భారతదేశం ఈనాటికి హిమాలయాల్లో అనేక ఔషధ మొక్కలు మానవ ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయి కరోనా వచ్చినప్పుడు అన్ని దేశాలు బెంబేలెత్తి భయపడుతుంటే ధైర్యంగా ఉన్న దేశం భారతదేశం మన ఇంట్లో ఉన్న పోపుల పెట్టే ఆయుర్వేద వైద్యాన్ని అందించి మన వ్యాధి నిరోధకతను కాపాడుతుంది భారతదేశంలో ఇంత జనాభా ఉన్న ఇన్ని బస్తీలు ఉన్నా కరోనాను తట్టుకోగలిగడానికి ఒక కారణం మన పోపుల పెట్టే ఇది చాలామందిని కాపాడింది ఆయుర్వేదంలో క్యాన్సర్ ను అరికట్టలేక పోవచ్చు కానీ క్యాన్సర్ వచ్చిన పేషెంట్లకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది ఈ మధ్య నేను ఈశాన్య రాష్ట్రాలు పర్యటించినప్పుడు అక్కడ ఒక్క హాస్పిటల్లో చూశాను వనమూలికలతోనే అనేక జబ్బులకు చికిత్స చేస్తున్నారు నాగేశ్వర ఆయుర్వేద హాస్పిటల్ ప్రాక్టికల్ గా ఉంటూ మంచి సేవలు



అందించాలని కోరుతున్నాను డాక్టర్ ఆకుల నాగేశ్వరుడు, మాట్లాడుతూ, మా ప్రత్యేకత కిడ్నీ ఫెయిల్యూర్ అయిన వారికి క్యాన్సర్ బాధితులకు తక్కువ ఖర్చులతో వైద్యం సమకూర్చడమే మా ప్రత్యేకత. మా వద్ద స్వతహాగా మందులు తయారు చేసే ఉత్పత్తి గిద్దలూరులో ఏర్పాటు చేశాము,, మా వద్ద ఆఫ్ లైన్ ఆన్ లైన్ సర్వీస్ కూడా అందుబాటులో ఉంది. ఈ ప్రారంభోత్సవంలో, బిజెపి గిద్దలూరు కన్వీనర్ బ్రహ్మేశ్వర ప్రసాద్, కొత్త అశోక్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు పెద్దపీఠం

■ **27 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్ -నవభూమి** : కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా,పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీ సభ్యులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని రాఘవేంద్ర నగర్ కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో కాలనీ అసోసియేషన్ సభ్యులకు అతి త్వరలో సీసీ రోడ్డు అందుబాటులోకి తెచ్చే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు,

చిల్కానగర్ డివిజన్లో గత నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 90 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయని తెలుపుతూ ముఖ్యంగా ఈ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న మా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు, ఈకార్యక్రమంలో



జిహెచ్ఎంసి అధికారులు డీఈ వెన్నెల గౌడ్,ఏఈ రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాణాల నారాయణరెడ్డి,కోకొండ జగన్, శ్యామ్,రాఘవేందర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కౌశిక్,సోమేశ్, ఉదయ్,డాక్టర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# జైహింద్ ర్యాలీకి తిరిగి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు



**కుత్బుల్లాపూర్ - మే 29:(నవభూమి ప్రతినిధి)** సిఎం జై హిందు సభకు తరలిన జగదిరిగుట్ట డివిజన్ కార్యకర్తలు దేశం కోసం ప్రజల కోసం బలిదానాలకు కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్జగద్గిరిగుట్ట ఆపరేషన్ సింధూరం నేపథ్యం వందలాది మంది కార్యకర్తలులోసైనికులకుసంఘీభావంగా నిజాంపేట బాచుపల్లి రోడ్లు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జైహింద్ సభకు వందలాది మంది కార్యకర్తలు జగదీర్



గుట్ట నుండిబయలుదేరినిజాంపేటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకుసభకు కదిలి వెళ్లారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర బిజెపి రాజకీయం చేస్తుందని నరేంద్ర మోడీ దేశం యొక్క సైనికుల త్యాగాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ పాకిస్తాన్ పై యుద్ధం చేసి భద్రకాళిగా దుర్గ మాతగాఆదిశక్తిగా నిలిచారని ప్రపంచ దేశాలు పొగిడినయని గుర్తు చేశారు భారత సైన్యం వెంట కాంగ్రెస్ పార్టీకార్యకర్తలసైన్యంనిలబడుతుందని అన్నారు దేశం కోసం ప్రాణాలు బలిదానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల చరిత్రను మరువలేరని అన్నారు యావత్ భారత ప్రజలు భారత సైన్యం పక్ష నిలబడి దేశం కోసం ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి కోఆర్డినేటర్ భరత్ గౌడ్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ రసీదు డివిజన్అధ్యక్షులు గణేష్ టెంపుల్ చైర్మన్ నరేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి డి యాదగిరి మహిళ కాంగ్రెస్ నాయకులు హైమావతి చంద్రకళ భాగ్యమ్మ లక్ష్మీ తదితరులు రాలిగా బయలుదేరారు

## విజయవంతమైన ఘనంగా జైహింద్ యాత్ర

### బండి రమేష్ నేతృత్వంలో భారీ ర్యాలీ

### సమావేశానికి హాజరైన ముఖ్య నేతల హాజరు

**కూకట్‌పల్లి, మే 29, (నవభూమి ప్రతినిధి)** : ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లిలో జైహింద్ యాత్ర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కూకట్పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున ర్యాలీగా తరలి వచ్చారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా బండి రమేష్ నేతృత్వంలో కార్యకర్తలు బాచుపల్లి పిఎన్‌ఆర్ కాలేజీ నుంచి సభా ప్రాంగణం వరకు ర్యాలీగా సాగారు. సభ విజయవంతంగా నిర్వహించడంలో కూకట్పల్లి కార్యకర్తల పాత్ర ప్రాముఖ్యంగా నిలిచిందని, పార్టీ నాయకులు, కార్యకర్తలను బండి రమేష్ అభినందించారు.





## రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ – మే 29:**(నవభూమి ప్రతినిధి)జంటసర్కిల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులతో వివిధ డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభి





# జైహింద్ యాత్రలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

- జైహింద్ ర్యాలీ భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు
- పోటాపోటీగా కాంగ్రెస్ నాయకులు ఫ్లేక్సీలు

**కుత్బుల్లాపూర్ – మే 29:**(నవభూమి ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్గౌడ్,మంత్రివర్యులతో కలిసి జై హింద్ యాత్ర ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కెజిఆర్ కన్వెన్షన్ వరకు నిర్వహించిన జై హింద్ యాత్ర ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ ,మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గార్లతో పాటు శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు, రాజ్యసభ సభ్యులతో కలిసి హకుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ జై హింద్ యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం కెజిఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన జై హింద్ సభలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ పై బిజెపి పార్టీ చేసిన నీచ రాజకీయ ధోరణి ప్రజలకు వివరించాలన్నారు.. దేశ సరిహద్దులో, మన దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులకు యావత్ దేశం అండగా ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీ పొన్నం ప్రభాకర్ గార్లతో కలిసి సంఘీభావం తెలుపడం జరిగింది అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ పిలుపుతో దేశ వ్యాప్తంగా చేపట్టే జై హింద్ యాత్ర సభ కుత్బుల్లాపూర్ నుండి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ సభ్యులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గల ఇంచార్జ్ లు,ఛైర్మెన్ లు,మహిళకాంగ్రెస్నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ ఐయు నాయకులు నాయకులు, సేవదల్ నాయకులు,బీసీ సెల్ సభ్యులు, ఎస్సి సెల్సభ్యులు,మైనారిటీ సెల్ సభ్యులు,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..











## జూన్ 1న డల్లాస్‌లో నిర్వహించే

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- ప్రవాస తెలంగాణ వాసులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపు
- సన్నాహక వేడుకల్లో పాల్గొన్న బాల్క సుమన్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్‌పల్లి, మే 29, (నవభూమి ప్రతినిధి)** : అమెరికాలోని డల్లాస్ నగరంలో జూన్ 1వ తేదీన జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం మరియు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి సన్నాహక వేడుకలు వర్జినియాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ



కార్పొరేటర్ మాధవరం రంగారావు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమం నిర్వహించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశంలోనే ఆదర్శంగా నిలిపారని ప్రశంసించారు. అదేవిధంగా జూన్ 1న డల్లాస్‌లో నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం మరియు బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు పార్టీ నాయకుడు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ప్రవాస తెలంగాణవాసులు అంతా ఆ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సన్నాహక సమావేశంలో పల్ల రవి, నడిపల్లి శ్రీని, వర్జినియా బీఆర్ఎస్ ప్రతినిధులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ -మే 29:(నవభూమి ప్రతినిధి)**ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద భాగ్యలక్ష్మి కాలనీ కి చెందిన కె.కిరణ్ కుమార్ తండ్రి కె.కేదారి(41) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గహ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారుడు కె.కిరణ్ కుమార్ కు 2.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లితో పాటు మూడేళ్ల పాప అదృశ్యం



**కూకట్‌పల్లి, మే 29, నవభూమి ప్రతినిధి** : ఓ యువతితో పాటు ఆమె మూడేళ్ల పాప మిస్టరీగా అదృశ్యమైన సంఘటన బాలానగర్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రంగారెడ్డి నగర్‌కు చెందిన సీత (21) ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. మంగళవారం (మే 28) ఉదయం 9 గంటల సమయంలో తన మూడేళ్ల కుమార్తె జాన్వితో కలిసి విధులకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరింది. అయితే ఉద్యోగం ముగిసిన అనంతరం ఇద్దరూ ఇంటికి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలింపు చేసినా ఫలితం లేకపోవడంతో మిస్సింగ్‌గా భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ పుటేజ్‌లతో పాటు సెల్‌ఫోన్ లొకేషన్లు పరిశీలిస్తున్నారు. వీరి అదృశ్యానికి కారణమే ఎవరైనా ఉన్నారా? లేక వీరే స్వచ్ఛందంగా వెళ్లిపోయారా? అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు వెల్లడించారు.

# 31న ఛలో వరంగల్ తరలిరావాలని: మేడ్చల్ జిల్లా ఎంఆర్పిస్ ఉపాధ్యక్షులు రాచమల్లు యాదగిరి మాదిగ



**కుత్బుల్లాపూర్ -మే 29:(నవభూమి ప్రతినిధి)**ఈనెల 31న చలో వరంగల్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ నెల ఢిల్లీ కేంద్రంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే ఈ దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అందుకొని వరంగల్ కేంద్రంగా రాబోతున్న సందర్భంగా వారికి మాదిగ మాదిగ ఉప కులాలు అలాగే సంపండ వర్గాలు స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగతెలియజేశారు

# జైహింద్ ర్యాలీలో సిఎంతో పాటు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు





**కుత్బుల్లాపూర్-మే 29:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ చౌరస్తాలో మొదట విన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కన్వెన్షన్ వరకు జై హింద్ ర్యాలీ అనంతరం కన్వెన్షన్, ప్రగతి నగర్ చౌరస్తాలో జై హింద్ సభ కార్యక్రమం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మినాక్షి నటరాజన్ తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల ఆహారం పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీఎలక్ట్రానిక్స్కమ్యూనికేషన్స్, పరిశ్రమలు వాణిజ్య మంత్రిత్వ శాఖ డి.శ్రీధర్ బాబు , మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి , ఎంపీ అనిల్.కుమార్ గారు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ గారు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారు, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కె.జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ విజయశాంతి , ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ గారు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్ రెడ్డి , సీనియర్ నాయకులు సంపత్ కుమార్ , ,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత , ఇంచార్జి ఉజ్మా షకీర్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , మేడ్చల్ ఏసీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ఏసీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , కూకట్‌పల్లి ఏసీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి పాల్గొన్నారు . అనంతరం .. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఖర్గే ,రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పెహల్గాం బాధితులకు మద్దతుగా జైహింద్ ర్యాలీని ఈ రోజు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార గౌడ్ ఆధ్వర్యంలో నిర్వయించుకుంటున్నాం. 2019 శాసన సభ ఎన్నికలలో ఆ నాటి ప్రభుత్వం నన్ను కొడంగల్ లో ఓడిస్తే కేవలం 14 రోజుల్లో నే నన్ను గుండెల్లో పెట్టుకునీనన్నుఎంపీగాగెలిపించారు.కావున నేను ఈ రోజు సిఎం మీ ముందు ఉన్నాను. ఈ రోజు దేశంలో నాయకత్వం లోపం వలన ఉగ్ర దాడులు జరగగా కేంద్ర ప్రభుత్వానికి అండగా క్యాండిల్ ర్యాలీ నిర్వర్తించి కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపినాము. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలి దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు కాదు అందరం కలిసి ఉండాలి. యుద్ధం సమయంలో రాహుల్ గాంధీ ఖర్గే కేంద్ర ప్రభుత్వం కు సంపూర్ణమైన మద్దతు తెలిపినారూ . ఆనాడు పీఎం గారికి మేము అండగా నిలబడి మీరు యుద్ధం చేయాలని మేము అండగా ఉన్నాము. ట్రంప్ నేను యుద్ధాన్ని ఆపిన అని అన్నప్పుడు మోడీ గారు మౌనం వహించడం సరికాదు. పీఎం గారు యుద్ధం అపాలన్నపుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలవలేదు యుద్ధం అంటే ధైర్యం ఉండాలే గుండెల్లో ధైర్యం ఉన్నవాడే యుద్ధాన్ని గెలిపించగలదు ఇందిర గాంధీ చైనా ను మోకాళ్ల పై నిలబెట్టినారు సంతోష్ బాబు గారు నీ చైనా పొట్టన పెట్టుకుంటే కేంద్ర ప్రభుత్వం ఒక్క మాటకూడా మాట్లాడలేదు 1971 పాక్ కు అమెరిక అండగా ఉన్నప్పుడు ఆనాడు ఇందిరమ్మ అమెరికా పర్యటనలో ఉండి కూడా నేను యుద్ధాని ఆపను నేనే ఎలా నా దేశాన్ని రక్షించుకోవాలని తెలుసన్నారు. అనాడు ఇందిర గాంధీ గారు పాక్ ను విడగొట్టి బంగ్లాదేశ్ ను పాక్ తో విముక్తి చేసినారు మోడీగారు మీకు పాక్ ఓడింకలేక పోతే ఆనాటి కాళికా దేవినీ ఆదర్శంగా తీసుకో, పాక్ తో యుద్ధం మొదలైన తరువాత తెలంగాణ తరుపున మనం అండగా ఉన్నాం. పాక్ మన దేశంలో చొరబడి 26 మంది పొట్టన పెట్టుకుంటే మీరు ఏంచేస్తున్నారు . యుద్ధం అయిన యుద్ధం నీతి అయిన కేంద్రాని రాజకీయం కావాలి. యుద్ధం చేయమని విరతిలకం దిద్ది మనం పంపిస్తే ట్రంప్ చెప్పినందుకు యుద్ధం ఆపిందు బీజేపీ వాళ్ళు దేనికోసం తీరంగా ర్యాలీ తీస్తున్నారు . దేశ భద్రత విషయంలో దేశ గౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెట్టిన మోదీ బెలిచిస్తాన్ ను విడగొట్టే శక్తి మీకు లేదు కానీ మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఈ ర్యాలీ ఎన్నికల కోసం కాదు ఓట్లకోసం కాదు ఈ దేశ సైనికుల ఆత్మస్థైరం కోసం దేశం కోసం ఇందిర రాజీవ్ గాంధీ సర్వం అంకితం చేసినారు పేద ప్రజల కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర చేసినారు. రాహుల్ గాంధీకి సొంత ఇల్లు లేదు మోడీ రద్దయిన వెయ్యి రూపాయల నోటు లాంటివాడు ఎప్పుడూ ఎన్నిక జరిగిన రాహుల్ గాంధీ ను ప్రధానిగా గెలిపించుకుందాం రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే మన దేశ ఆత్మగౌరం నిలబడుతుంది అని తెలిపారు.

# భవన నిర్మాణ కూలీ దుర్మరణం

## 3వ అంతస్తు నుండి కింద పడి అక్కడికక్కడే మృతి

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 29**: నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి కిందపడి ఓ కూలీ దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదీనాగూడలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మదీనగూడలో నిర్మిస్తున్న భవనంలో ఛత్తీస్ గడ్ రాష్ట్రం, కవీర్ ధామ్ జిల్లా, పండరియా గ్రామానికి చెందిన వికెందర్ రాజ్ ఖండే (20) బతుకుదెరువు కోసం హైదరాబాదుకు వచ్చి భవన నిర్మాణ కూలిగా పనిచేస్తున్నాడు. గురువారం భవనంలోని మూడవ అంతస్తులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు శివ పంచాంగం నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇన్స్పెక్టర్



క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యాక్టివా బైక్ ఢీకొని మహిళ మృతి



**కూకట్ పల్లి, మే 29, (నవభూమి ప్రతినిధి)** : యాక్టివా బైక్ ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన కేపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. రోడ్డుప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈఘటన పై ఆలకుంట భీమయ్య అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భీమయ్య తన కుటుంబంతో కలిసి పీజేఆర్ నగర్‌లో నివసిస్తున్నాడు. అతని భార్య ఆలకుంట బాలకిస్టమ్మ (వయస్సు 40) గత పదేళ్లుగా కె పి హెచ్ బి కాలనీ హాస్టల్‌లో హౌస్ కీపింగ్ పని చేస్తోంది. మే 29వ తేదీ ఉదయం 5.30 గంటలకు ఎప్పటిలాగే ఆమె పని కోసం బయటికి వెళ్లింది. ఉదయం 6.15 గంటల సమయంలో, రీమిడి హాస్పిటల్ దగ్గర ఉన్న పిలర్ నం. 732 వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో, మియాపూర్ నుండి కూకట్‌పల్లికి వెళ్తున్న టిజి 08క్యూ 2261 నంబర్ గల యాక్టివా బైక్‌ను నడుపుతున్న యువకుడు ఆమెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలకిస్టమ్మను సమీపంలోని రీమిడి హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతుండగా ఆమె మృతిచెందిందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై భీమయ్య, ప్రమాదానికి కారణమైన బైక్ రైడర్‌ను సైఫ్ (వయస్సు 20), రఫీగా గుర్తించారు. అతడు నిర్లక్ష్యంగా వాహనం నడపడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు భీమయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై ఎస్ఐ ఎం. మల్లేశం విచారణ చేపట్టారు.

## అరికెపూడి గాంధీ దంపతులకు పలువురు శుభాకాంక్షలు

### ఘనంగా 40వ వివాహ వార్షికోత్సవ వేడుకలు





**కూకట్‌పల్లి, మే 29, (నవభూమి ప్రతినిధి) :** పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ దంపతుల 40వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్‌రెడ్డి, సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శివసాగర్, చంద్రమౌళి, సాగర్, సంపత్, లక్ష్మీనరసయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, చంద్రమౌళి తదితరులు వివేకానంద నగర్ లోని నివాసంలో ఎమ్మెల్యే గాంధీ దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అరికెపూడి గాంధీ, శ్యామలాదేవి ఆదర్శ దంపతులుగా సమాజానికి మార్గదర్శకులవుతున్నా రన్నారు. వారు అష్ట ఐశ్వర్యాలతో, ఆరోగ్యంగా, చిరునవ్వుతో నిండిన శతజీవులు కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

## భారత సైనికులకు మద్దతుగా కాంగ్రెస్ జైహింద్ ర్యాలీ

**కూకట్‌పల్లి, మే 29, (నవభూమి ప్రతినిధి) :** భారత సైనికులకు మద్దతుగా, బీజేపీ కుట్ర రాజకీయాలకు వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో జై హింద్ ర్యాలీ, సభ ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేపీజీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ%ొ% దేశాన్ని ఓటు రాజకీయాల కోసం చీల్చాలని చూస్తున్న బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులకు ఇది మద్దతుగా చేస్తున్న కార్యక్రమన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సభ్యుడు రోహిత్ చౌదరి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేతలు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## మల్లన్న తండాలో ఘనంగా

# సేవాలాల్ మహారాజ్ 3వ వార్షికోత్సవ వేడుక







**మేడ్చల్-మే 29:(నవభూమి ప్రతినిధి):** మేడ్చల్ - మే 29:(నవభూమి ప్రతినిధి)గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సేవాలాల్ తండా లోని సేవాలాల్ మహారాజ్ ఆలయం 3వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏమ్మెల్సి కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.అంతకుముందు ఎమ్మెల్సీ కవితకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు బోనాలతో, సంప్రదాయ నృత్యాలతో డప్పు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత బోనం ఎత్తుకొని ఆలయం వరకు నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు సేవలాల్ మహారాజ్ ఆలయంలో నిర్వహించిన హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత లంబాడి మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్వహకులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి

■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 29:** డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, ఎఫ్.సి.ఐ. కాలనీ, బాలాజీ నగర్, ఆదిత్య నగర్, జేపీఎన్ నగర్, ఏఎస్ రాజు నగర్ కాలనీలలో రూ.85 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని అన్నారు. నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో, అత్యవసరమైన చోట్ల ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ నారాయణ, డీజీఎం అమీరుద్దీన్, మేనేజర్ సునీత, నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి

■ కోలిండియా, సింగరేణిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

■ కీలక సమీక్ష




**కొత్తగూడెం మే 29 నవభూమి ప్రతినిధి:** రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్ కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు,బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ... బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీ ఎస్డీఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.